ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 24 జులై, 2026 | పేజీలు : 6


## తీజ్ పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని నాయకుని తండా గ్రామంలో బంజారాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తీజ్ పండుగలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ బీర్లఐలయ్య పాల్గొన్ని బంజారాల యువతులతో బంజారాల నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచ్ల పోరం మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు సుదర్శన్, డిసిసి అధికార ప్రతినిధి కవిత వెంకటేష్ గౌడ్, సునీత రవీందర్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు కళ పాల్గొన్నారు

# గుంజలూరులో... చెరువు భూములు గుటకాయ 'స్వాహా'!

**సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వేంల మండలం గుంజలూరు గ్రామంలోని పెద్దచెరువు, దొడ్డికుంట చెరువు భూములను కబ్జాదారులు మింగేశారు. ఈ రెండు చెరువులు దాదాపు 130 ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగి ఉండగా రూ.12కోట్ల విలువైన దాదాపు 30 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైంది. చెరువు సమీపంలో ఉన్న గ్రామ రైతులతోపాటు పెన్‌పహాడ్ మండలం భక్తళాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు హద్దురాళ్ళను తొలగించి కబ్జా చేసి పెద్దఎత్తున మట్టి కట్టలు పోశారు. ఈ కబ్జా పర్వం గత కొన్ని నెలల నుండి సాగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవు. వారి మొద్దు నిద్రతో చెరువులు కుదించుకుపోతున్నాయి.**

### రూ.12కోట్ల విలువైన 30 ఎకరాలకు పైగా భూమి కబ్జా

### నిద్రావస్థలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** గుంజలూరు గ్రామంలో పెద్దచెరువు, దొడ్డికుంట చెరువులు ఉన్నాయి. 130 ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగి ఉండగా ఈ చెరువుల కింద దాదాపు వెయ్యి ఎకరాల పంట సాగు అవుతుంది. కాగా చెరువు సమీపంలో భూములు ఉన్న కొంతమంది రైతులు చెరువు భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. పెద్దచెరువు విస్తీర్ణం 70 ఎకరాలు ఉండగా ఇందులో దాదాపు 15 ఎకరాలకు పైగా కబ్జాకు గురికాగా, దొడ్డికుంట చెరువు విస్తీర్ణం 60 ఎకరాలు ఉండగా ఈ చెరువులో కూడా సుమారు 15 ఎకరాల వరకు కబ్జా చేశారు. హద్దురాళ్ళను తొలగించి...

చెరువులకు ఉన్న హద్దురాళ్ళను తొలగించి పెద్దచెరువు, దొడ్డికుంట చెరువుల భూములను కబ్జా చేశారు. సొంత ఊరు రైతులతోపాటు పక్కన ఉన్న పెన్‌పహాడ్ మండల పరిధిలోని భక్తళాపురం గ్రామానికి చెందిన రైతులు కూడా కబ్జా చేసిన పరిస్థితి. ఇదంతా గత వేసవిలో కొనసాగిందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. కబ్జా చేసిన భూముల్లో మట్టితో ఎత్తు కట్టలు పోసి భూమిని చదును చేశారు. రూ.12కోట్ల విలువైన దాదాపు 30 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైందంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థమవుతుంది.

**చెరువులు నిండితే కట్టలు తెగే ప్రమాదం...**

వర్షాలు సమృద్ధిగా పడి చెరువులు నిండితే చెరువు కట్టలు తెగే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. చెరువుల భూములు కబ్జాకు గురవడంతో పై నుంచి వచ్చే వరద నీరు ఊరి మీద పడే ప్రమాదం ఉందని దీంతో నివాసాలు ముంపుకు గురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

పెద్దచెరువు, దొడ్డికుంట చెరువు భూములు పెద్దఎత్తున కబ్జాకు గురైన విషయం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కొంతమంది కబ్జాదారులకు అధికారులు కూడా అండగా ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ భూముల ధర ఎకరాకు రూ.40లక్షల వరకు ఉంది. దీంతో కబ్జాదారులు యథేచ్ఛగా చెరువు భూములను కబ్జా చేసి అధికారులకు కూడా కొంత ముడుపులు ఇస్తున్నట్లు గ్రామస్తులు బహిరంగంగానే చెబుతున్నారు.

చెరువు భూములు కబ్జాకు గురైంది వాస్తవమే...

**రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేస్తాం : గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు**



తమ గ్రామంలోని పెద్ద చెరువు, దొడ్డికుంట చెరువు భూములు కబ్జాకు గురైనది వాస్తవమేనని గుంజలూరు గ్రామ సర్పంచ్ బొల్లి కొండ సైదులు చెప్పారు. ఆయన ప్రజాపక్షంతో మాట్లాడుతూ ఇన్ని రోజులు తాము చెరువుల వైపు అంతగా చూడలేదని కొంతమంది ఇచ్చిన సమాచారంతో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి చెరువులను పరిశీలించడం జరిగిందన్నారు. ఇది వాస్తవమని గుర్తించిన తాము చెరువుల వద్ద నుండే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫోన్‌లో సమాచారం అందించామని తెలిపారు. గ్రామ పెద్దలతో కలిసి వెళ్ళి అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నామని చెప్పారు. కబ్జాదారుల చెర నుండి భూమిని పరిరక్షించాల్సిన బాధ్యత తనతోపాటు గ్రామ ప్రజలపై ఉంద





## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మండలంలోని ఇమాంపేట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కోరారు. తనిఖీలో భాగంగా కిచెన్, డైనింగ్, బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించారు. సరుకుల నిల్వ విధానం, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కూరగాయలను, సరుకులను నాణ్యత దెబ్బతినకుండా వెలుతురు తగిలే విధంగా ఎత్తైన ప్రదేశంలో భద్రపరచాలని, గుడ్లను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్ పెట్టుకోవాలన్నారు. వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు కొద్దిసేపు హిందీ పాఠాన్ని బోధించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** మొబైల్ యాప్ ద్వారా యూరియా సరఫరా చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యూరియా యాప్‌ను రద్దు చేసి నేరుగా యూరియాను రైతులకు అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆపార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎలినీనో తో రైతులు వేసిన పంటలు ఎలా పండించాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. యాప్ అర్థం కాక చాలా మంది రైతులకు యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా పేపర్ లీకేజీలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తుంటే, బీజేపీ నిరంకుశ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అమానుషమని ఖండించారు. ఈ సమావేశానికి బొమ్మరబోయిన లాలయ్య అధ్యక్షత వహించాగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపారి వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య,ఈదులకంటి కైలాష్,మధగోని సత్యమ్మ,మునుగోటి దయాకర్,మందుల పాండు పాల్గొన్నారు.



## డ్రగ్స్, మత్తు పదార్దాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/నడిగూడెం:** విద్యార్థులు డ్రగ్స రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని నడిగూడెం ఎస్ఐ తేజస్విని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మత్తు పదార్దాల నివారణకై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలకు మొదటిసారి సందర్శించిన ఎస్ఐ తేజస్వినిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఘుశ్రీదేవి, ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, ఎండి మౌలాన, వేపూరి పర్వతాలు, నవీన్, కరివిరాల మాజీ సర్పంచ్ పాతకొట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం



**ప్రజాపక్షం/నడిగూడెం:** ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో రోగాల బారీన పడటం పాటు పర్యావరణానికి చోటు కలుగుతుందని ప్రతి విద్యార్థి స్టీల్ బాటిల్స్‌లోనే మంచినీరు తాగాలని స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.సులోచన అన్నారు. గురువారం పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థులు అందరూ స్టీల్ బాటిల్స్‌తో తాగునీరు తెచ్చుకోవడంతో వారిని ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ కవర్లను నిషేదించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. అరోగ్య అలవాట్లపై విద్యార్థులు దృష్టి సారించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్న తరగతి ఉపాధ్యాయురాలు వీరకుమారిని అభినందించారు.

## భూమి సర్వే పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మోతె :** పాలేరు జలాల ద్వారా నీరు అందించేందుకు మండలంలో భూమి సర్వే గురువారం పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని బల్లు తండ నుంచి రావిపహాడ్ గ్రామంలో పాలేరు జాలల ద్వారా మండల వ్యాప్తంగా సాగుకు సరిపడ నీటిని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాలువ పనులకు భూమి సర్వే నిర్వహించడం జరుగుతుందని సర్వే బృందం చెప్పారు. సర్వేను వేగవంతంగా నిర్వహించి పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనులు కూడా త్వరలోనే ప్రారంభం చేయనున్నట్లు వెల్లడించారు.

## సిమెంట్ బల్లాలు ఏర్పాటు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటి లోని 7, 8 వార్డులో 28వేల రూపాయల విలువ గల పది సిమెంట్ బల్లాలను ప్రధాన కూడలిలో గురువారం 7వ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ జ్యోతి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థంగా కూర్చోవడానికి ఉండాలని కొప్పుల సర్వయ్యమాజీ సర్పంచ్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు, ముదుసు సతీష్, ఫోటోగ్రాఫర్ పొకబత్తిని శేఖర్ తండ్రి లక్ష్యయ్య జ్ఞాపకార్థంగా వీరందరి సహకారంతో వార్డులలో మూడవ విడత పది సిమెంట్ బల్లలాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## దేశంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శవంతమైన, నంబర్‌వన్ మున్సిపాలిటిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డు సీతారాంపురం ప్రాంతంలో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా మంజూరైన రూ.5లక్షలతో మురికి కాలువ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలోని శివారు ప్రాంతాలతో పాటు అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడిని నివారించేందుకు దోసపాడు ప్రాజెక్టును పునరుద్ధరించి, సూర్యాపేట ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం అందించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/నడిగూడెం:** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించి ఎఈ వెంకట గణేష్‌తో రైతులకు 24గంటల కరెంట్ సరఫరాపై ఆరా తీశారు. కేవలం 12 గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారని సాయంత్రం ఐదు గంటల తర్వాత త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరగట్లేదని పలువురు రైతులు మాజీ ఎమ్మెల్యే ముందు తమ బాధలను వినిపించారు. రైతులకు 24గంటల కరెంట్ ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. కెసిఆర్ హాయంలో పదేళ్లలో రైతులు సమృద్ధిగా పంటలు పండించుకున్నారని రైతులకు 24గంటల విద్యుత్ అందించిన ఘనత కెసిఆర్‌దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లా నర్సిరెడ్డి, అనంతుల ఆంజనేయులు, దాసరి శ్రీను, ఈకెపేట సర్పంచ్ దొడ్డి నర్సింహారావు, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, మారుతి ఉపేందర్, దున్న సుధాకర్ పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలి



**ప్రజాపక్షం/మునగాల:** మండల రైతులు వరి పంటలు కాకుండా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆకుపాముల, కోదండరామాపురం, తాడ్వాయి, కలకోవ, గణపవరం, సీతానగరం గ్రామాల్లో ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భజలాలు కూడా తగ్గుముఖం పడతాయన్నారు. రైతులు వరి పంటను సాగుచేయడం వల్ల నీరు అందక పంటలు ఎ ండిపోయి రైతు నష్టపోయే ప్రమాదం ఉందని, వరి పంట తగ్గించుకోవాలి, వరికి బదులు తక్కువ నీరు అవసరమైన ఆరు తడి పంటలైన కందులు, మినుములు, పెసర్లు, బొబ్బెర్లు, ఆముదం, ఉలవలు, కూరగాయలు, జొన్నలు, సజ్జలు తదితర పంటలను వేసుకోవాలని, నీటిని పొదుపు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునిత, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/మునగాల:** విద్యార్థుల జీవితాలను హరిస్తున్న గంజాయిడ్రగ్స్, మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో మత్తు పదార్దాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలపై వివరించారు. చాలమంది యువత సరదాగ మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వీరబాబు, హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, కానిస్టేబుల్ శివ, కావేరి, జానిపాషా, శ్రీను, ఉపాధ్యాయులు సైదయ్యగౌడ్, బిఎస్ గౌడ్, జాకీర్, రమేష్ పాల్గొన్నారు.

## ఫుడ్ స్టోరేజీ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిధిలోని మేడారం గ్రామంలో గురువారం ఫుడ్ స్టోరేజీ బిల్డింగ్ (ఆహార నిల్వ చేసే భవనం) నిర్మాణానికి శంకుస్థాపను మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పారెపల్లి సత్యనారాయణ లు ప్రారంభించారు. ఈ భవనం 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఎంపీవో నాగరాజు, ఎఈ కళ్యాణ్, ఎపిఎం శ్రీనివాస్, కట్ట రామారావు, బచ్చలకూరి ప్రకాశ్, తాళ్ల సురేష్‌రెడ్డి, కట్టా కృష్ణారావు, ఉప సర్పంచ్ పెద్ది సైదులు, కవిత, జాన్సీ,. మామిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నీట్ విద్యార్థులకు సంఘీభావం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** న్యాయమైన తమ డిమాండ్ల కోసం మడమ తిప్పని పోరాటం చేస్తున్న నీట్ విద్యార్థులు శాంతియుత పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు. గురువారం హుజూర్‌నగర్‌లో బిసి ముఖ్య నాయకులైన బిజి హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు చిలకరాజు శ్రీను, గడ్డం రాంబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి, హోంశాఖ మంత్రి అమీత్‌షా, నిందితుడు విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ గుండెమీద చేయి వేసుకుని ఆలోచన చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ దుర్మార్గ చర్యకు నిరసనగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

## విజయదుర్గ ఆలయంలో నవ చండీ హోమం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని శ్రీవిజయ దుర్గ దేవాలయంలో గురువారం నవచండీ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మోలుగు శ్రీనివాసచార్యుల బృందం, అయ్యగార్లు రవిశర్మ, శరత్ శర్మ, ఆంజనేయ శర్మ, ఫణి శర్మ, దిలీప్ కుమార్ శర్మ నేతృత్వంలో నవచండీ హోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అన్నదాన దాత మాలోతు మోతి లాల్ బుజ్జి, అమ్మవారి పుష్పాలంకరణ దాత రాచకొండ విజయ్, పూజ సామాగ్రి దాత పోరెడ్డి రవీందర్‌రెడ్డి శైలజలు సమర్పించినట్లు ఆలయ కమిటి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీధర్, కొణత ం కృష్ణారెడ్డి, కొణతం లచ్చిరెడ్డి, మొక్కపాటి శ్రీనివాసరావు, రాచకొండ శ్రీను, సురగాని వెంకటరెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్కాలర్‌షిఫ్‌లు అందజేత



**ప్రజాపక్షం/కోదాడ:** సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సేవ చేయడమే లక్ష్యంగా కాకతీయ సేవా సమితి పనిచేస్తుందని గ్రీన్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం దుర్గాపురంపై జంక్షన్ కాకతీయ కళ్యాణ మండపంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిఫ్ అందజేశారు.ఈ సమావేశంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెద నాటి వెంకటేశ్వరరావు, సురేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరం మల్లేశ్వరి, రావెళ్ల సీతరామయ్య, విద్యుత్ ఎస్ఈ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, నాయకులు మహబూబ్‌జానీ పాల్గొన్నారు.

## పోలీసుల హింసను ఖండించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు జరిపిన లాఠీఛార్జి, భాష్పవాయువు ప్రయోగాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోదాడ పట్టణంలోని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగిన లాఠీచార్జికి నిరసనగా సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, జె.సాయికుమార్, జంగపల్లి శ్రీనివాస్, గంట నాగరాజు, శరభందరెడ్డి, సత్తిరెడ్డి, తిరపయ్య, శ్రీను, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.





## హ్యాండ్లూమ్ స్పెషల్ సెక్రటరీని కలిసిన తడక రమేష్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి ప్రొడ్యూసర్స్ కంపెనీ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ గురువారం నూతనంగా నియమించబడిన హ్యాండ్లూమ్ స్పెషల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్ ఐఎఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కత్ చేనేత పరిశ్రమ అభివృద్ధికి రూపొందించాల్సిన విధివిధానాలను, కార్మికుల ఉపాధి ఎగుమతులు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల పట్ల చర్చించారు. వెంటనే ఆయన స్పందిస్తూ త్వరలో క్షేత్రస్థాయి పరిశీలనకు రానున్నట్లు తెలిపారు. రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ గోపాల్ రావు ఆయనతో పాటు ఉన్నారు.

## 28లోపు ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు చివరి తేదీ

**ప్రజాపక్షం/కోదాడ:** 14 సంవత్సరాల వయసు నిండిన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈనెల 28లోగా అడ్మిషన్ పొందాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ సెంటర్ కోఆర్డినేటర్ ఎండి సలీంషరీఫ్ గురువారం ప్రతిక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో అడ్మిషన్ కోసం టిసి, రికార్డు షీట్, ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, కులం సర్టిఫికెట్‌తో ఈనెల 28లోగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సంప్రదించి అడ్మిషన్ తీసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 99124 51123 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## రేపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించాలని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, రెండవ అదనపు జిల్లా న్యాయమూరిత డాక్టర్ శివరామ ప్రసాద్ అదేశాలు జారీ చేసినట్లు ఆ సంస్థ సిబ్బంది అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీపతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగిస్తారని ఆమె తెలిపారు.

## ఆరుతడిపంటల సాగుపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదిక నందు ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రభుత్వ సూచనలు పాటిస్తూ రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, రైతులు పందిరి వెంకటరెడ్డి, కాసాని శివ, పాతకోట్ల రాము, నర్సింహారెడ్డి, నాగశేషు పాల్గొన్నారు.



## స్వచ్ఛ హాలియానే లక్ష్యం



**ప్రజాపక్షం/హాలియా:** స్వచ్ఛ హాలియా నే లక్ష్యంగా ప్రతి ఒక్కరు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026పై అవగాహన సమావేశాలు నిర్వహించారు. పలు వార్డుల్లో కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి వెలువడే వ్యర్థాలను తప్పనిసరిగా తడి చెత్త పొడి చెత్త మూలంలోనే వేరు చేసి చెత్త సేకరణ వాహనానికి ఇవ్వాలని సూచించారు. సాధ్యమైనంత వరకు తడి చెత్తను ఇంటి వద్దనే హోం కంపోస్టింగ్ ద్వారా సేంద్రి య ఎరువుగా తయారుచేసి ఇంటి పరిసరాల్లోని మొక్కలకు వినియోగించుట తెలిపారు. చెత్తను మూ లంలోనే వేరు చేయడం ద్వారా దర్గాల శా)యత ని ర్వహణ సులభతరంగా ఉంటుందని దీనివలన ఆరోగ్యకరంగా ఉండేందుకు దోహదపడుతుందని చెప్పా రు. మున్సిపాలిటీలోని ప్రతి పౌరుడు స్వచ్ఛ మున్సిపాలిటీకి నడుం బిగించి తమ సహకరించాలని కోరారు.

## ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**వర్షం ఎక్కడ పడితే అక్కడే ఎప్పుడు పడితే అప్పుడే ఒడిసిపట్టి ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోని భూగర్భ జలాలను పెంపొందించాలని మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ సూచించారు.వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించి, భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన క్యాచ్ ది రైన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం ఎక్కడ పడితే అక్కడే,ఎప్పుడు పడితే అప్పుడే ఒడిసిపట్టాలి అనే సందేశంతో పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటిని డ్రైన్ల ద్వారా వృథాగా వెళ్లనీయకుండా, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, మహిళా పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఉచిత ఆరోగ్య శిబిరాలను అందుబాటులోకి తీసుకురావడం అనేది న్యాయవాదులకు న్యాయవాద సిబ్బందికి ప్రతి ఒక్కరికి ఉపయోగకరమైన కార్యక్రమం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ అన్నారు.గురువారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆర్.ఎల్. హాస్పిటల్ వారి సహకారంతో జిల్లా కోర్టులో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో అనేక కొత్త వ్యాధులు విజృంభిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కవిత, సీనియర్ సివిల్ జడ్జి పురుషోత్తమరావు, మున్సిఫ్ జడ్జీలు హిమబిందు, సాయి సేరణ్ తేజ, మేఘన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆకవరపు సతీష్ కుమార్,బచ్చనబోయిన అశోక్ కుమార్,ఉపాధ్యక్షురాలు నూకల సంధ్యారాణి,బార్ అసోసియేషన్ సభ్యులు రాములు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** ఎల్‌నినో ప్రభావంతో మండలంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 100 శాతం వర్షపాతం లోటు నమోదైనందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయ అధికారి శశాంక్ కోరారు. గురువారం మండలంలోని దొండపాడు, బుగ్గమాదారం, కిష్టాపురం గ్రామాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక నీటి అవసరమున్న వరి, మిరప పంట విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల కంది, నువ్వులు, ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలన్నారు. జూలై 31లోపు స్వల్పకాలిక కంది రకాలు పిఆర్‌జి 716, డబ్లుఆర్‌జి 225 విత్తనాలు విత్తుకోవాలని, ఆగష్టు 7 లోపు నువ్వుల విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు జె. దుర్గాభవాని, పి. భవన్, గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## పానుగోడు గ్రామాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని పానుగోడు గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఉప సర్పంచ్ జోగు అరవింద్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని దుర్గానగర్‌లో గల ముత్యాలమ్మ గుడి గత కొంతకాలంగా నిరాదరణకు గురై పిచ్చి మొక్కలతో అధ్వాన్నంగా తయారైన విధానం చూసి గ్రామ ఉప సర్పంచ్ జోగు అరవింద్‌రెడ్డి, జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో పిచ్చి మొక్కలు తొలగించి, రూ.12వేల రూపాయలతో ఫ్లోరింగ్ లాగించారు. త్వరలో శ్రావణమాసంలో జరిగే వనభోజనాలకు ముత్యాలమ్మ గుడిని సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల తిరుపతి, యల్లావుల గురవయ్య పాల్గొన్నారు.

## 31లోగా ఇ-కెవైసి పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలోని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడి ఈనెల 31 నాటికి ఈకెవైసిను పూర్తి చేయడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుతం బియ్యం పంపిణీ పూర్తయిన నేపథ్యంలో తదుపరి పంపిణీ ప్రారంభమయ్యేలోపు ఉన్న సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈకెవైసిపూర్తి చేయని లబ్ధిదారులందరూ తమ సమీప ప్రభుత్వ చౌక ధరల దుకాణానికి వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ కార్డుల్లో నమోదైన ప్రతి సభ్యుడు వ్యక్తిగతంగా ఈకెవైసి చేయించుకోవాలని స్పష్టం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు,అనారోగ్యంతో ఉన్న లబ్ధిదారులకు అవసరమైన సహాయాన్ని అధికారులు,ప్రభుత్వ చౌక ధరల దుకాణ డీలర్లు అందించాలని ఆదేశించారు.ఈనెల 31 నాటికి జిల్లాలో 100 శాతం ఈకెవైసి పూర్తి చేయడంలో విఫలమైతే, ఆహార ధాన్యాల కేటాయింపుపై సబ్సిడీ నిలిపివేయడం లేదా కేటాయింపులు తగ్గించడం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

## కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. కోదాడ మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ మామిడి రామారావు కేక్ కట్ చేసి కెటిఆర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెటిఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం వినూత్న రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఇక్కడ అనవాయితీగా వస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 25 మంది ఆటో కార్మికులకు పది లక్షల రూపాయల ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ అనంతుల సైదయ్య, కౌన్సిలర్ చంద్రశేఖర్, బత్తుల కృష్ణ, వీరబాబు, మాజీ కౌన్సిలర్ లలిత, చందు, వెంకటి, వెంకన్న, సీతయ్య, సిలర్, అఖిల్, మున్న, లింగా, ఆటో యూనియన్ నాయకులు బోధన్, కిషోర్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/త్రిపురారం :**జ్యోతి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు, జ్యోతి హాస్పిటల్ అధినేత డాక్టర్ మువ్వా రామారావు అన్నారు.ఈసందర్భంగా గురువారం త్రిపురారం మండలంలో చెన్నై పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వైద్యం అందక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆయా ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము,మాజీ ఎంపిటిసి చిన్నాలు,మాలో దశరథ నాయక్, వైద్య బృందం డాక్టర్లు వినీత్, సాయి, విక్రమ్, వైద్య సిబ్బంది నాగేంద్ర బాబు, నాగరాజు, విష్ణు, సంధ్య, రేణుక, ప్రత్యూష పాల్గొన్నారు.

## ఓటు గల్లంతు కాకుండా చూసుకోవాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** అర్హత కలిగిన ప్రతి ఒక్క నిజమైన ఓటర్ కూడా ఓటరు జాబితాలో ఓటు గల్లంతు కాకుండా చూసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్ బిఎల్‌ఏలకు సూచించారు. గురువారం మండలంలోని వెంపటి, రామన్నగూడెం తండ, మంచె తండ, సూర్య తండ, దేవుని గుట్ట తండ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు రివిజన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓల నియోజక వర్గ ఇంచార్జి పానుగంటి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, నాయకులు రుద్ర రామచంద్రు, పోలేపాక రామచంద్రు పాల్గొన్నారు.





## ఈశ్వర్ కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన కోట ఈశ్వర్ కుటుంబ సభ్యులను అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కోట ఈశ్వర్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈశ్వర్ మృతి కుటుంబానికి, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, బాధితుని బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్, ఎంపి చామల జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నకిరేకల్** :ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను నకిరేకల్ మెయిన్‌సెంటర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి ఇద్దరికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టీపిసిసి మేనిఫెస్టో నెంబర్ చామల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,గాదగోని కొండయ్య, లింగాల వెంకన్న పాల్గొన్నారు.

## వైభవంగా సువాసిని పూజ

**ప్రజాపక్షం/నకిరేకల్** : మండల కేంద్రంలోనిశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలోని దుర్గామాత ఆలయంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాహి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు అమ్మవారికి అభిషేకాలు,షోడశోపచార పూజలతో పాటు సువాసినీ పూజలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు.ఈసందర్భంగా మహిళలు ముత్తైదువులకు చీర,సారే లు సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రాభట్ల లలిత, రామడుగు శశిరేఖ, పెండ్యాల భాగ్యలక్ష్మి,కొంపెల్లి లక్ష్మయ్య మంగమ్మ దంపతులు, గుడిపాటి పద్మ తదితరులున్నారు.

## 18 గంటల విద్యుత్ అందించాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని సుద్దాల గ్రామంలోని సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసి జిల్లా మాజీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్‌తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్ట



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళల్లో అధికంగా కనిపిస్తున్న క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ ప్రధాన ఆరోగ్య సమస్యగా మారుతున్న నేపథ్యంలో,ఈ వ్యాధి నివారణకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ పిలుపునిచ్చారు. 14 సంవత్సరాల వయస్సు గల కౌమార దశ బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనదని, శాస్త్రీయంగా నిరూపితమైనదని,దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు రూ.10 వేలకుపైగా ఖర్చు అవుతుండగా, తెలంగాణ ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రులు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీలు) ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న అర్హత కలిగిన బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా పొందేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, అలాగే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# అంత్యక్రియల పేరిట అధిక వసూళ్లు.. అరికట్టాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ పరిధిలో అంత్యక్రియల సందర్భంగా వివిధ సేవల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ సేవలకు ఏకరీతి ధరలు నిర్ణయించాలని సీనియర్ న్యాయవాది కొండ యాదగిరి గౌడ్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అన్ని వర్గాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. చితికి కట్టెలు, డప్పు సేవల కోసం రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు, ఐదో రోజు నిర్వహించే కార్యక్రమాల సందర్భంగా గంగిరెద్దుల వారు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు, చివరి రోజు కాటికాపరులు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు, చాకలి వారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు, మంగలి వారు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు, పురోహితులు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంత్యక్రియల సేవలకు సంబంధించి అన్ని కులాల పెద్దలు, సంబంధిత సేవల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయంతో ధరలు ఖరారు చేయాలని, వాటిని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. మరణించిన కుటుంబాల దుఃఖాన్ని ఆర్థిక భారం మరింత పెంచకుండా మానవతా దృక్పథంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ స్థలాలను పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలి

**ప్రజాపక్షం/భువనగిరి :** గ్రామంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణను గుర్తించి ఆ స్థలాలను పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలని తాజ్ పూర్ గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అన్నారు. తాజ్‌పూర్ గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అధ్యక్షతన సర్వే, భూమి కొలతలు యాదాద్రి భువనగిరి జిల్లా వారి భూ పునః సర్వే అవగాహనా (Resurvey) కార్యక్రమంలో భాగంగా తాజ్ పూర్ లో గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ దేవాలయాలకు సంబంధించిన స్థలాలలో గ్రామ ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని వారు కోరారు. ఈ భూ పునః సర్వే వలన గ్రామ ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగ కూడదని వారు ఈ సందర్భంగా కోరారు. భూ పునః సర్వే కార్యక్రమ అవగాహనా గ్రామసభకు గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి భువనగిరి తహసిల్దార్



సి.జగన్మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ భూ పునః సర్వే కార్యక్రమంలో భాగంగా పైలెట్ గ్రామంగా తాజ్ పూర్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ బలరాం, సామాజిక వేత్త డా॥ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహమ్మద్ గాలిబి యాకూబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు పాల్గొన్నారు.

## వేములకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నకిరేకల్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు క్యాబినెట్ మంత్రి హోదా లభించిన సందర్భంగా తెలంగాణ మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు వేముల వీరేశంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దాట్ల అయోధ్య,తాటిపాముల సైదులు,మట్టి ప్రసాద్, కొమ్ము ఇద్దయ్య,ఊట్కూరి సైదులు,ఆడెపు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో బోరు మోటర్ మెకానిక్ మృతి

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం పుల్లెంల గ్రామంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు లక్కినేని గూడెంకు చెందిన షేక్ సయ్యద్ (38) వృత్తిరిత్య బోరు మోటర్ మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. పనిలో భాగంగా గురువారం పుల్లెంల గ్రామంలో బద్దుల స్వామి అనే రైతు బోరు మోటర్ రిపేర్ కొరకై వెళ్లి పుల్లెంల గ్రామంలో బోరు మోటర్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైయ్యారు. వెంటనే 108 వాహనంలో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు ధృవీకరిం చా రు. దీంతో షేక్ సయ్యద్ మరణంలో అక్కినేనిగూడెంలో విషాయ ఛాయలు అమలుకున్నాయి.



## తొలి ఏకాదశి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం,చెరువుగట్టులో నిర్వహించనున్న ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి మహోత్సవాల కరపత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ తొలి ఏకాదశి ఉత్సవాలు ఆధ్యాత్మిక విశిష్టత కలిగినవని, భక్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు,దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ వారాల రమేష్,ధర్మకర్తలు కొమ్ము శ్రీను, మందుల నరసింహ, రంగా శ్రవణ్ కుమార్,నల్ల అనిత,పాల మహేష్, వీరపల్లి రఘునాథ్ రెడ్డి,మర్రి లింగస్వామి, గద్దగాటి యాదయ్య,రేగట్టి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ(దామరచర్ల):** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్‌టీయూటీఎస్ దామరచర్ల మండల శాఖ నాయకులు డిమాండ్ చేశారు.దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన మండల శాఖ అధ్యక్షుడు యామగాని సూర్యం,ప్రధాన కార్యదర్శి ధరావత్ రవీంద్ర నాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్‌సీ ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ (కరవు భత్యం) బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా విడుదల చేసి ఉపాధ్యాయుల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జీవో నెం.25 అమలులో ఉన్న విధానానికి బదులుగా, ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పదవులు బాధ్యతలను పెంచుతుంది



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పదవులు బాధ్యతలను పెంచుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తప్పి గాంధీ, కలకోట లక్ష్మయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం సంయుక్త కార్యదర్శి చల్లా సత్యనారాయణ, చందా రాజశేఖర్‌ల సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గత కొంతకాలం నుండి ఆర్యవైశ్య సంఘం కార్యక్రమాలకు చురుకుగా పాల్గొంటూ సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. అనంతరం చల్లా సత్యనారాయణ, చందా రాజశేఖర్‌లు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సంయుక్త కార్యదర్శిగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మాజీ అధ్యక్షులు మీలా వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండా శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పలంచు కృష్ణ, నాయకులు నరేందర్, గోరెంట్ల సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామన్నపేట సిఐగా బాధ్యతలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా మోలుగురి రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ,సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు,నేరాల అదుపునకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, అక్రమకార్యకలాపాలు, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ మోలుగురి రవికి ఎస్సై, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు, శుభాకాంక్షలు తెలిపారు.



## జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/రామన్నపేట** : ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న జగన్మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్,డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమా ర్, డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో ప్రస్తుత ఎల్నినో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎల్నినో ప్రభావం అధికంగా ఉండటంతో మండలంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం తక్కువగా కురవడం వల్ల రైతులు కూరగాయల వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు వేసుకోవాలని సూచించడం జరిగింది. కందులు, పెసర్లు, కూరగాయలు, పండ్ల పంటలు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్, మండల తహశీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని పూజ, వార్డు సభ్యులు, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వ వైఖరి, నీట్ పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ చందంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ** : కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,నిరసన కార్యక్రమాన్ని,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబెర్స్,కాంగ్రెస్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపి చామల జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి** : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పుట్టిన రోజు సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి సెంటర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దరూరి యోగానంద చార్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు కుంటిగొర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నాయకులు కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భూదాన్ పోచంపల్లి మండలం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, భారత లవ కుమార్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, నాయకులు పాక మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అతహర్ అధ్వర్యంలో భువనగిరి



జిల్లా కేంద్రంలోని రైతు బజారు ఎదురుగా బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగెల్లపల్లి శ్రీవాణి రవి కుమార్, గ్రంథాలయ చైర్మన్ ఓవైస్ చీష్టి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు పోతంశెట్టి వెంకటేష్, బర్రె జహంగీర్, పీసీసీ డెలిగేట్ మెంబెర్ తంగేళ్లపల్లి రవి కుమార్ మాట్లాడుతూ జననాయకుడిగా పేరొందిన ఎంపీ చామల సుఖ సంతోషాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు పొందాలని తెలిపారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన దినం సందర్భంగా గురువారం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పర్వతం వేణు మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న కిరణ్ కుమార్ రెడ్డి ఆయుష్ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోచంద్రశేఖర్ ఆజాద్. మిరియాల సైదులు,మేడి అశోక్. పున్న సత్యం,వనం వినయ్, సత్యనారాయణ. నరేష్, సురేష్, మహేష్, జగదీష్ వంశీ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్** : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల పుట్టినరోజు వేడుకలను మోటకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, సర్పంచులు భూమండ జయమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బిసి కులగణను చేపట్టాలి

**ప్రజాపక్షం /భువనగిరి:** దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో, బీసీ కులగణను చేపట్టాలని, బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా, బిసి రిజర్వేషన్ల అర్హతలు బీపీ మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ ను, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బెంగళూరులో నిర్వహించే మహాసభకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బీసీలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని, బిసి సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి పట్టణంలోని, మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, ముఖ్యఅతిథిగా పాల్గొని చలో



బెంగుళూరు ఓబిసి మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుక్కదుగు సోమయ్య, మాజీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సాబన్కార్ వెంకటేష్, భువనగిరి మండల అధ్యక్షులు జిన్న మల్లేష్, కౌన్సిలర్లు పచ్చర్ల జగన్, చీమల రాజు యాదవ్, ఏలే శివ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**ప్రజాపక్షం/డిండి;** పాధ్యాయులు తమలో ఉన్న బోధనా నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా విద్యాశాఖాధికారి సుసింధర్‌రావు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి ఆవరణలో గురువారం ప్రారంభమైన మూడు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, శిక్షణా తీరుతెన్నులను పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈశిక్షణా కార్యక్రమంలో మండల విద్యాధికారి నరసింహా, స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి శ్రీనయ్యలతో పాటు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తున్న మధు, కమురుద్దీన్, రవి, అమరేందర్, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/చండూరు:** గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇడికూడ గ్రామ సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవన్ కుమార్ అన్నారు. నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గురువారం ఇడికూడలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సర్పంచ్ పాల్వాయి రమాదేవి ప్రారంభించి మాట్లాడుతూ ఆర్థికంగా బాధపడుతూ వైద్యం చేయించుకోక ఇబ్బంది పడుతున్న వారికి ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. కామినేని ఆస్పిటల్ వారు ఇడికూడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అబినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి నర్సింహ్మా, వార్డు సభ్యులు నాంపల్లి విజయ , ఇరిగి నాగరాజు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి రూ.18 కోట్ల నిధులు విడుదల

### చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు హర్షం

**ప్రజాపక్షం/రామన్నపేట** : రాష్ట్రంలోని గీత కార్మికుల సంక్షేమం కోసం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం18 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం పట్ల సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సంఘం జిల్లా అధ్యక్షుడు కప్పల(పరిటాల) రవి కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది గీత కార్మిక కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని, గౌడ అన్నలకు ప్రభుత్వం తోడుగా నిలవడం అభినందనీయమని రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గీత కార్మికుల న్యాయమైన కోరికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి, త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలకేంద్రంలో తుర్కపల్లి బీజేపీ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ నివాసంపై జరిగిన దాడిని ఖండిస్తూ బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు యట పెంటయ్య, భానోత్ శత్రు నాయక్, భానోత్ శంకర్ నాయక్, చాంద్ పాషా పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం



**ప్రజాపక్షం/మోటకొండూర్** : రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామికం అని, విద్యార్థులకు మద్దతుగా శాంతి యుత ధర్నాలో పాల్గొన్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దుశ్చర్య అని వంగపల్లి పిఎసిఎస్ చైర్మన్ నెమ్మని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మండల మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై జరిగిన దాడికి నిరసనగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేశ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామికవాది, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి అన్నారు. నేడు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రజాస్వామికవాదుల ఆధ్వ ర్యంలో వలిగొండ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్లకా ర్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామి కవాదులు బోయ సుధాకర్, బోయ కుమార్, పండి రాకేష్, ఏర్పుల సాయి, చేకూరి బాబు, కట్టెల ప్రదీప్, మాదాను ఆకాష్, ఎర్ర బాబు, ఓర్సు గణేష్, దోర్నాల వంశీ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : నీట్ పరీక్ష లీకేజ్‌కి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్‌లో సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టిపల్లి సైదులు, ఎల్గూరి గోవింద్, మేకనబోయిన శేఖర్, వెల్పుల వెంకన్న, వీరబోయిన రవి, వల్లపుదాసు సాయికుమార్, పంతంగి గోపాల్, కొండ వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, పోలీసులు రాహుల్‌గాంధీని అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో మాదాసు నాగయ్య



ఆధ్వర్యంలో నిరహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామ్యేలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, ఓరుగంటి రవి, బొల్లెద్దు వెంకన్న, మండవ సైదులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** ప్రజా స్వామ్య బద్దంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం అని రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా గురువారం గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్ళి బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు ఉపేందర్, అనిల్, కుమార్, నారాయణస్వామి, రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు భాస్కర్, మాజీ ఎంపిపి వేణుగోపాల్, హరితాదేవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోతె** : నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసి నింధితులను శిక్షించాలని కోరుతూ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వీరన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ధర్నా నిర్వహించి ప్రధాని మోది దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పుల్లారావు, బొడ్డు నర్సయ్య, రాంరెడ్డి వీరబాబు, సోమయ్య, గురువయ్య, అంజయ్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వారికి మద్దతుగా, ఎన్‌టిఏ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఎస్‌ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు రహదారిపై ర్యాలీ నిర్వహించి, అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, రాజేష్, జయరాం, మహేష్, అంజలి, శృతి, అంకిత పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకిస్తూ విద్యార్థులకు మద్దతుగా పీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా లో భారీ ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ అధ్య




క్షుడు వెంపటి శ్రీనివాస్, పొదిలి కృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిడమనూరు:** నీట్ ప్రశ్న పత్రం లీకేజీ విషయంలో రాహుల్ గాంధీ, ప్రధాన మంత్రి నివాసం ముందు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న క్రమంలో రాహుల్ గాంధీని ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నిడమనూర్ మండల కేంద్రంలో కోదాడజడ్చర్ల జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయకుమార్ గౌడ్,నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,ఉన్నాం చిన్న వెంకటేశ్వర్లు,సత్యనారాయణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** కాంగ్రెస్ అధినాయకత్వం రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి ఆధ్వర్యంలో,యువకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ వైఖరి పై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరెల్లి సతీష్ రెడ్డి,పేరెల్లి నాగేష్,రెగట్టి రవీందర్ రెడ్డి,దైద గిరి,రావు ఎల్లారెడ్డి,గుడుగుంట్ల సుందర్,పుట్టల పెద్ద వెంకన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే ల అరెస్ట్‌ను నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు గాయం శ్యాంసుందర్ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి,పుల్లెంల అచ్చాలు గౌడ్,బత్తుల ఉషయ్యగౌడ్,సత్తు సత్తయ్య,బింగి కొండయ్య,జేరిపోతుల భరత్ గౌడ్, మాదాసు నరసింహ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతపల్లి** : నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఘటనలో మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేతలను అప్రజాస్వామ్యంగా అరెస్టు చేసి తరలించిన తీరుకు నిరసనగా రాహుల్‌గాంధీకి మద్దతుగా మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపింది. టీపీసీసీ పిలుపు మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన రాస్తారోకోలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాయక్, జిల్లా అధికారి ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, అంగీరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్‌గాంధి గారి పై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : ప్రజాస్వామ్య బద్దంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీ గారి అరెస్టుకు నిరసనగా ఎస్సి సెల్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీపార్కు యందు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగారం శంకర్, కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, అనిల్, నర్సింహా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/త్రిపురారం:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులను ఖండిస్తూ గురువారం త్రిపురారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లంపల్లి జానయ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడి మల్ల బుచ్చిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,ధనావత్ భాస్కర్ నాయక్,అంబటి సోమయ్య,ధూళిపాల రామచంద్రయ్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర నాయకులను అరెస్టు చేసిన బిజెపి ప్రభుత్వ చర్యలను ప్రతిఘటిస్తూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య, బాలకృష్ణ, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్** : కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రియాంకల అక్రమ అరెస్టులను నిరసనగా మండల కేంద్రంలో ని గురువారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లాలు నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కళాశాల చంద్రశేఖర్, సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ ,జంగాల సాలమ్మ ,రవీందర్,నాంపల్లి సైదులు ,పక్కా నాయక్, వట్టాల శ్రీను,పాపిరెడ్డి,శంకర్ నాయక్ ,శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు



రామన్నపేట